# ఫ్యాక్షనోళ్ళు

-రుక్మిణి

వెంకటప్పారెడ్డంటే ఆ ఏరియాకే హడలు. హడలి పోవడానికి కారణం వుంది. మొదటిది వాడి ఆకారం. మెడ తిరగకుండా బలిసినవాడు.. వాడి వంగిన చేతులు ఏనుగు తొండాలు. వాడి బుర్రమీసాలు చూస్తే కాలరుద్రుడైనా పస్తాయించాల్సిందే! వాడి నెత్తిమీద చాలా భాగం రాలిపోయి మిగిలిన కాసిని రాగి వెంట్రుకలు కంపరం పుట్టిస్తాయి. మిగిలిన భాగం ఎండలోనైనా... నీడలోనైనా.. భోర్లించిన రాగి చెంబులా మిలా మిలా మెరిసిపోతుంది.

అప్పారెడ్డి నర్సారెడ్డికి నమ్మినబంటు. నమ్మిన బంటు ఎట్లా అయ్యాడు అంటే, వీడు విసిరినట్లు మరొకడు బాంబులు విసరలేడు. వీడు వేటకత్తిగానీ అందుకుంటే ఎదుటి వైరివర్గం వారి పుచ్చెలు పుచ్చకాయల్లా రాలిపోతాయి. ప్రాణం మీది ప్రేమా.. భయం ఏనాడో వదిలేసినవాడు కాబట్టి - నిస్సంకోచంగా ఎదుటివర్గం వారిని తన తొడలు చరుచుకుంటూ.. వాళ్ళ కాళ్ళూ చేతులూ నరికి పారేస్తాడు. అందుకే!

"అప్పారెడ్డీ... వెంకటరెడ్డి గుంపు బాగా తెలివి మీరిపోతున్నారు..."

"అయ్యా!" అప్పారెడ్డి మీసం మెలేసి హుంకరించాడు.

"అంతేకాదు - ఎలక్షన్లలో మన ఇద్దరు కాండిడేట్లను ఓడించినారు. సంబరం కూడా చేసుకున్నారు. మంట మండిపోతుంది. పైన వాండ్లు మన మీద మండి పడుతున్నారు.

"ఆc.. ఆ!" అప్పారెడ్డి తొడ చరిచాడు.

"అంతేకాదు - మన పొలం బోరుకు దగ్గర్లోనే మరో బోరు తీయిస్తున్నారని తెలిసింది. వాడి బోరు లోతు పూర్తయితే మన బోర్లోని నీళ్ళు గోవిందా.. వెళ్ళు.. గుంపును వెంటేసుకుని పొయ్యి వాడి సంగతి చూడు... లాభం లేదు! ఇదుగో వేటకొడవలి... ఇదుగో బాంబులు సంచీ!' నర్సిరెడ్డి సరుకూ, జప్పలా అందించాడు.

వెంకటప్పారెడ్డికి ఒళ్లు పొంగింది... కండ్లముందు ఏమీకనబడ్డం లేదు. వూగిపోతూ తొడలూ... జబ్బలూ చరిచి గుంపును వెంటేసుకుని పొలాల వెంటబడ్డాడు.

"అరరె... నిజమే... బోరింజను బుర్ర బుర్ర మోగి పోతుంది. హన్నో... అసలు వీళ్ళకు ఎన్ని గుండెలు? ఎంత ధైర్యం.." అప్పారెడ్డి పండ్లు పటపటలాడించి వురుక్కుంటూ పోయి, కసిగా బోరింజన్ని లాగి ఒక తన్నుతన్నాడు. కాలు కలుక్కుమంది. అప్పారెడ్డి రాగి వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి.

"ఎవడ్రా ఈడ బోరు పని మొదలుపెట్టిందీ?" అని ఒకగావుకేక పెట్టడంతో ఎక్కడివాళ్ళక్కడ బొమ్మల్లా నిలబడిపోయారు.

## ప్రకృతి దృశ్యాలు

ప్రకృతి దృశ్యాలు
మనుషుల్ని వివశుల్ని చేసే
సమ్మోహనాస్త్రాలు
దేవుడు ప్రసాదించిన / అద్భుత వరాలు
మనసుపెట్టి చూడాలేగాని
కనువిందులు చేసే అందాలు
ప్రకృతి నిండా పరుచుకుని
అనవరతం / అలరిస్తూనే వుంటాయి
నింగిలోన ఎగిరే పిట్టలు
నేల మీద ఊగే బెట్టులు
మోగాన విరిగే నవ్వులు
మొక్కకు పూచే పువ్వులు
నింగి నుండి రాలిపడే
వానచినుకులు
నేల మీద పరుచుకునే / నీటి బుగ్గలు
ఆకాశాన్ని తాకే
కొండ కొమ్ములు
పాతాళాన్ని కొలిచే
లోయలోతులు
వగైరాలన్నీ
అందాలను ఆరబోస్తూ
ఆనందాలను పంచిపెట్టే
ప్రకృతి దృశ్యాలే!

-జి. నీలకంఠం

"నీకెందుకిస్సె... మా పొలంలో మేం బోరేసు కుంటున్నాం... కావాల్నంటే యా బాబుగాడి పొలంలో వంద బోర్లేసుకోమను... పొండిస్సె"! వెంకటరెడ్డి కొడుకు పెడసరంగా జవాబిచ్చాడు. అతడి అనుచరులు వికవికా నవ్వారు. అప్పారెడ్డి కోపం వెంట్రుకల్లోని తసీలా గుండుదాకా అంటింది.

"అట్లనీ.. ఏదీ.. ఎట్లా వేస్తవో వెయ్యి!" అప్పారెడ్డి మొండిగా అరిచాడు.

"తనగుట్టంతా...వొస్తన్నంగా!" అని వాడు ఇంజను శబ్దం మరింత పెంచేశాడు.

అంతే-

"ఎలక్సన్లలో మా వాళ్లను ఓడిత్రారా"

" ఓడిత్తాంరా...!"

అల్లరి చెలరేగిపోయింది. వెంకటరెడ్డి మడుసులు ఓ యాభై మంది దాకా వున్నారు. తలో ఇంత కర్రో కసుపో పట్టుకున్నారు. వీపుల నానుకొని వేట కొడ వండ్లు కూడా పెట్టుకువచ్చే బాపతు... అప్పా రెడ్డికివన్నీ ఎరుక... అయినా అప్పారెడ్డి ఇవన్నీ పట్టిచ్చు కునే రకం కాదు.

అప్పారెడ్డి ముక్కులుబ్బరించి సాచి వెంకట్రెడ్డి కొడుకు డొక్కలలో తన్నుతన్నడంతో రణం మొద లయింది. వాడు ఎగిరి అయిదారడుగల దూరంలో పడ్డాడు. పంచె వూడినంతయింది. అప్పారెడ్డి వేట కొడవలితో కోలాటం మొదలు పెట్టాడు. ఓ పదిమంది చేతులు సునాయసంగా నరికేశాడు. ఎగిసెగిసి పడుతూ అప్పారెడ్డి నాటు బాంబులను బాగా లాఘవంగా విసరడంతో బోరింజను కుదేలయిపోయింది. దాని డ్రయివరు లబలబలాడుతున్నాడు. వాడి మెడ దొరకబుచ్చుకుని ఓ పది గజాల దూరం గిరాటేశాడు. హాహాకారాలు చేస్తూ వెంకటరెడ్డి మనుసులు రక్తాలు ఓలలాడుతుండగా పరుగు లంకించుకున్నారు.

దీన్ని చూసినవారి వెంటబడి నోటికి వచ్చినట్లు బండ బూతులు తిడుతూ అప్పారెడ్డి పొలిమేరల దాకా తరిమాడు.

"ఒరే...వాళ్ళు ఇకుముందిలాంటి తిక్కతిక్క పనులు చేస్తే మెట్టందుకుని పబ్లికున బాదుత.. పొండి నీయమ్మ....!

అప్పారెడ్డి లపలప తొడలు చరిచాడు. ఇంటిదారి పట్టారందరూ. "అప్పారెడ్డీ... రెడ్డీ... శబ్బాస్... వింటని... అబ్బో.. అబ్బో... మొత్తం గ్రవుండంతా నీదేనటగద. నీ జబ్బసత్త చూపినవట... బాంబు దెబ్బలు దమదమ... శబ్బాస్..! నర్సిరెడ్డి వాడికి వంద రూపాయల కాగితాలు మూడందించాడు. వాడు జులుముగా నర్సిరెడ్డి కొట్టంలోకిపోయి గంపకింద నుండి వాటమైన కోడిపుంజు నొకదాన్ని అందుకుని, చంకన పెట్టుకుని ఇంటిదారి పట్టినాడు.

❖ ❖ ❖

అప్పారెడ్డి దోవలో 'బ్రాందీ షాపు'లోకి దూరి ఒక అరబాటిలు రమ్ము గటగట తాగినాడు. తేన్చినాడు. కండ్లుమిటకరించినాడు. ఓ హూంకరింపు చేసి మరో అరబాటిలు, మరోచంకలో ఇరికించుకుని, ఇంటి తలుపును తట్టకుండానే ఒక తన్ను లాగి తన్నడంతో అది ధడేలుమని తెరుచుకుంది.

"యెవడ్రా అదీ... లుచ్చానా కొడుకు.. వాళ్ళకేం రోగాలు పుట్టిందిరా... బాంచెత్! పడగ్గదిలో నుండి అతిభీకరమైన మాటలు వినిపించినాయి.

దబ్బున అప్పిరెడ్డి చంకలోని కోడిపుంజు జారి కిందపడింది. రమ్ము సీసా పడిపోకుండా పొదివి పట్టు

## కన్న నిజాలు

దొడ్డ వారి మాట గడ్డి గాదంబయ్యె
చెడ్డ వారి మాట చెరకు తీపి
మంచి చెడుల నెంచు అంచవలెను భువి
విసుగు చెందకుండ వినుము కన్న

దొంగతనము చేసి దొరలుగా ముసుగేసి
దొరక బోరు వారు దొంగగాను
కాలమహిమ కాదు కాంచన మహిమరా
విసుగు చెందకుండ వినుము కన్న

రైతు పుడమి రాజు నేత జనవిధాత
కలసి మెలసినపుడు కనక వృష్టి
రైతు కూలినపుడు నేత రాతలు మారు
విసుగు చెందకుండ వినుము కన్న

చీర తళుకు పెంచు చేనేత ధీశాలి
కూడు గూడు లేక కుమిలిపోవు
వృత్తి దూరమైన మిత్తిపాలు పడును
విసుగు చెందకుండ వినుము కన్న

మూఢ నమ్మకాల ఛీడకుట్టిందిలే
ఛీడ పీడ విరగ జాడలేదు
మురుగునాల స్కీము మూలబడిన యట్లు
విసుగు చెందకుండ వినుము కన్న

-జె. కొండన్న

కున్నాడు. పిల్లిలా అడుగులు వేస్తూ పడగ్గది ముందుకు చేరినాడు.

లోపల బెడ్‌మీద అప్పారెడ్డి భార్య అప్పమ్మ వళ్ళు విరుపుల భోజులో పడుకునుంది. ఆవిడది వరంగల్. అప్పిరెడ్డి ఒక సందర్భంలో అక్కడి సెంట్రల్ జైలు నివాసముంటున్న సందర్భంలో... రిమాండు కాబట్టి అడపాదడపా కోర్టుల కొచ్చీ సందర్భంలో... అక్కడి టీ దుకాణం అప్పమ్మ నడిపేది. పరిచయమైంది. అప్పారెడ్డి రాగిచెంబు తలా.. కండలు.. గుబురు మీసాలు చూసి అప్పమ్మ ముచ్చట పడింది. ప్రేమ అంకురించి మొగ్గేసింది. అప్పటికింకా అప్పిరెడ్డి పెండ్లి కాలేదు. కాబట్టి కట్టేసుకున్నాడు.

ఆవిడది మహాకాయమే! సుఖభోగి - నిత్య ఆహారాభిలాషి...కోపగ్రస్థ... కార్యసాధకదీక్షాపరు రాలు.. మొండి ఘటం... నల్ల రాయిలా... శానపోసిన కండలు.. పెద్దపెద్ద హైబ్రిడ్ దొండకాయిల్లాంటి చేతి వేళ్ళు... పాదాల వన్యప్రాణి సంరక్షణ అభయా రణ్యంలో తిరగాడే పెద్దపులిలాంటి తలా... మెడా... భారీదేహం... ఓహ్ చూడగానే మరిచిపోలేని ఆకట్టుకునే రూపం.

పెండ్లి చేసుకుని అప్పారెడ్డి ఒక ఇంటి వాడ య్యాడు. పొందిన సుఖం మాట బ్రహ్మదేవుడెరుగు. కొండంత అండ... అదేచాలు!

"అప్పీ.. అప్పీ... కోడిపుంజు తెచ్చినాను. పీకి.. కాసిచ్చి... కూర... మరోక్షణం మళ్ళీ అప్పారెడ్డి మాట్లాడ్డానికి సందుదొరకలేదు. అప్పమ్మ ఝాడించి తన్నిన తన్నుకు అప్పారెడ్డి పుంజుతో సహ బయట వరండాలో వెల్లకిల్లాపడ్డాడు. పుంజు వురకు లాగా కాలందుకున్నాడు.

"అప్పీ... అప్పీ ఏందిరా... పప్పీ... నే.. ను. కో.. డి..ని కోయను!" పడుకున్న దాన్ను తాపుతావ్. శరం లేదుర బాంచెత్!" "తోడాకలు దీస్త" ఖబద్దార్!"

అట్ల ఓ పావుగంట పకోడీలు నవుల్తోనే తిట్టిన తిట్టు తిట్టుకుండా తిట్టింది. అప్పారెడ్డి మవునంగా దాని పీక తప్పిచ్చి బూరు పీకడం మొదలు పెట్టాడు. అప్పుడు కోపంగా... సుతారంగా లేచి కదులుకుంటూ వాడి దగ్గరకు వచ్చింది.

"జాగర్తగా కోయ్‌బే... ముందు సరిగ్గ కాపు.. గా అల్లరల మనలీయినాయి. పోయిమీద పెట్టు... తొడ లూడవద్దు... స్పె చెయ్!" సన్నగొంతులా ఘీంకరిం చింది. అప్పారెడ్డి హడలిపోయాడు. ఆ హడలుకు కత్తిపీట సర్రున తెగింది. బొటబొట నెత్తురు కారింది. అప్పారెడ్డి విలవిల.. వలవల్లాడిపోయాడు.

"యాట కొడవలి తిప్పెటోడివాయ్... కత్తిపీటకీ మొచ్చె... కానియ్!" అప్పారెడ్డి కూర పోయిమీద పడేసి ఆదరాబాదరాగా రమ్ము సీసాకోసం వెతుకులాట మొదలు పెట్టిండు.

"ఏందిర.. సీసనా.. పో...పోయి మరోటి పట్కరా..పో!" అప్పటికే దాన్ని అప్పమ్మ ఖాళీ చేసిపారేసిందని పసిగట్టి, కుపితుడైన అప్పారెడ్డి పండ్లు పటపట కొరికినవాడాయెను. అంతే! మెడమీద ఏదో కొండరాయి కూలినట్లయింది. ఆ భారీ దెబ్బకు అప్పా రెడ్డి కాసేపు భూమికి కరుచుకుపోయినాడు. ముక్కు పగిలింది. మోచేతులు పగిలాయి. మెడ ఊడినట్ల యింది. మూలుకుంట లేచినాడు.

"ఏందె ఇదీ... ఇదే సరసం... మీదబడి బాదు డేనా... చెప్పు! చెప్పడానికి అప్పటికే రమ్ము మత్తులో వుంది. ఎడంకాలు జాగర్తగా ఎత్తి అప్పారెడ్డి నడుం మీదలాగి ఒకటి చెప్పనే చెప్పింది. అప్పారెడ్డి ఎదుట గోడకు ధడాల్న కరుచుకున్నాడు.

అప్పమ్మ అప్పుడు నోరు తెరిచి తిట్లకు లంకించు కుంది.

"ధు...చాతగాని బేవ్‌కూఫ్... నీకు పెండ్లం ఎందు కురా.... పెండ్లానికి రమ్ము తాగిచ్చనోడివి... ఏం పుటక." తిడుతూనే వాడి మెడతాన కాలరు పట్టి అట్లా సులాగ్గా తాపి వీధిలోకి విసిరేసింది. వాడు అరవకుండా మట్టిలో వుండలా దొర్లాడు. వీధిలో ఎవరూ వినకుండా జాగర్తపడ్డాడు.

నయం! వీధిలో ఎవడూలేడు. బాగా రాత్రయి పోయింది.

సిగ్గు శరంలేని జాతి... బాంబుల అప్పిరెడ్డంట.. వీడిమొఖం... వీడిపనితనానికి.. యాటకొడవలి.. ధు వీడి బతుకు చెడ"!

అప్పిరెడ్డిలో రోషం పొడుచుకొచ్చింది. "నీ యబ్బ ఏంది నీ పొగరు... నీ తడాఖా!" అని అప్పిమీద లంఘించబోయాడు. అప్పి వేలాడుతున్న వాడి రాగి జట్టుందుకుని గిరగిర తిప్పింది. తర్వాత ఓపిగ్గా తలను పట్టి మంచానికేసి బాదింది. పెద్దగా అరవకుండా అందరూ వింటారని అప్పారెడ్డి పళ్ళ బిగవున అదుము కున్నాడు. నుదుట బొప్పికట్టింది. గబగబ విదిలించు కుని వీధిలోకి వచ్చి పడ్డాడు.

■